# ప్రజాశక్తి

బుధవారం 26 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

# ఆర్థిక అక్రమాల్లో ఆలపాటి?

## రూ.60.19 కోట్ల సేవా పన్నులు చెల్లించకుండా కాలయాపన

**ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్ధుల గుణగణాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆర్థిక వ్యవహారాలు ఒక్కొక్కటి తెరపైకి వస్తున్నాయి. దీంతో ఆయనకు ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎదురుగాలి వీస్తోంది. ఎన్ఆర్ఐ విద్యా సంస్థలను నడుపుతున్న ఆలపాటి ఆ విద్యా సంస్థల ద్వారా విద్యార్థుల నుండి వసూలు చేసిన ఫీజులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన సర్వీసు టాక్స్ వ్యవహారాలు చర్చనీయాంశమవుతున్నాయి. సర్వీసు టాక్స్‌ను ఆయన చెల్లిచకుండా ఏళ్ల తరబడి వాయిదా వేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల మొత్తంలో ప్రయివేటు విద్యా సంస్థల వారు ప్రభుత్వం నిర్ధేశించిన మొత్తాన్ని సేవా పన్నుగా చెల్లించాలి. ఆలపాటి నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి ముక్కుపిండి భారీగా ఫీజులు వసూలు చేశాయి. ఈ ఫీసులకు సంబంధించి 60 కోట్లా 19 లక్షల 17 వేల 794 రూపాయల మేర సేవా పన్నును కేంద్రానికి చెల్లించాలి. ఈ పన్ను చెల్లింపులపై 2013-14లో కేంద్ర సంస్థలు నోటీసులు కూడా ఇచ్చాయి. అయితే దీనిపై ఆయన ట్రిబ్యునల్‌కు వెళ్లారు. అప్పిలేట్లో (మిగతా 2లో)

## భూ వివాదాల మాటేమిటి?

### సోషల్ మీడియాలో ఆలపాటికి పట్టభద్రుల ప్రశ్నలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు పట్టభద్రులు పలు ప్రశ్నలు సంధిస్తున్నారు. పలు భూ వివాదాలు, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి పలు అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టభద్రులు సంధించిన ప్రశ్నలిలా ఉన్నాయి.**

1.విజయవాడకు చెందిన బ్రాహ్మణ సామజిక వర్గం 1969లో ప్రారంభించిన శ్రీ దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ (శాతవాహన కళాశాల) సొసైటీలోకి తెనాలికి చెందిన మీరు ఎలా చొరబడ్డారు?

2.మీరు ఆ సొసైటీ సెక్రటరీ/కరస్పాండెంట్‌గా ఎన్నికవ్వడం చట్టరీత్యా చెల్లుబాటు కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు నిజం కాదా?

3. ఫిబ్రవరి 17, 2017న కష్ణా జిల్లా సొసైటీ రిజిస్ట్రార్ జి.ప్రజాపతిరావు (మిగతా 2లో)

## వంశీని విచారించిన పోలీసులు

11 వరకు రిమాండ్ పొడిగింపు

వార్త మెయిన్‌లో

## వైసిపి నేతలకు సుప్రీంలో ఊరట

వార్త మెయిన్‌లో

## ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారానికి తెర

వార్త 5లో

వార్త 8లో

మీడియాతో మాట్లాడుతున్న సుంకర రాజేంద్ర

## లక్ష్మణరావుకు న్యాయవాదుల మద్దతు

# హైకోర్టులో కెఎస్ లక్ష్మణరావు ప్రచారం

**ప్రజాశక్తి - గుంటూరు :** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థిగా పోటీచేస్తున్న సిటింగ్ కెఎస్

లక్ష్మణరావు హైకోర్టు ప్రాంగణంలో ప్రచారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిదంబరం, సీనియర్ న్యాయవాదులు, ఇతర న్యాయవాద మిత్రులు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందిని కలిసి తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేస్తానని, మండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు, కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, హైకోర్టు కమిటీ ప్రధాన కార్యదర్శి యడవల్లి రమేష్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదుల్ని కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న లక్ష్మణరావు

## విఎంసిలో ఆలపాటి ప్రచారం

**ప్రజాశక్తి - విజయవాడ :** ఈ నెల 27న జరిగే కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంగళవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, డిప్యూటీ లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధం

### కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** ఈ నెల 27న జరిగే ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఆయన మంగళవారం... సహాయ రిటర్నింగ్ అధికారి డిఆర్‌ఓ కే చంద్రశేఖర రావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలో 63,114 మంది పట్టభద్రులు ఉన్నారని,వీరిలో 35,321 మంది పురుషులు, 27,789 మంది మహిళలు, నలుగురు థర్డ్ జెండర్స్ ఉన్నారన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిందని, సెక్షన్ 144 అమల్లోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలో 31 లొకేషన్లలో 77 పోలింగ్ కేంద్రాలున్నాయని చెప్పారు. 477 మంది అధికారులను, సిబ్బందిని కేటాయించామని వివరించారు. వీరిలో 94 మంది ప్రిసైడింగ్ అధికారులు, 92 మంది ఏపీవోలు, 199 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు 92 మంది మైక్రో అబ్జర్వర్లు కూడా ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. మచిలీపట్నం నోబుల్ కళాశాల, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. బుధవారం ఉదయం నుండి పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రాలున్న విద్యాసంస్థలకు ఈనెల 26, 27 తేదీల్లో సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

## మొదటిపేజీ తరువాయి

### ఆర్థిక అక్రమాల్లో ఆలపాటి?

కూడా దానిని కొట్టివేశారు. దీంతో ఆయన హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. ఆ తర్వాత 2018లో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది. ఇలా సేవా పన్ను చెల్లించకుండా ఆలపాటి కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

**భూ వివాదాలపై ఫిర్యాదు**

ప్రభుత్వ ఈనాం భూములను ఆక్రమించిన ఆలపాటిపై చర్యలు తీసుకోవాలని జై భీమ్ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. పలకలూరులోని సర్వే నంబర్ 272, 280, 281లలో 46.82 ఎకరాల ఈనాం భూమిని 2004లో ఆక్రమించి లే అవుట్ వేశారని, తప్పుడు ధృవపత్రాలు సృష్టించి పద్మావతి నగర్ పేరుతో వెంచర్ వేసి భూములు విక్రయించి కోట్లాది రూపాయలు గడించారని సంఘం ఆరోపించింది.

### భూ వివాదాల మాటేమిటి?

కార్యదర్శిగా, నిడమోలు రమా సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా మరికొంత మంది సభ్యులతో ఉన్న యాజమాన్య కమిటీని ఆమోదించగా, 30-03-2017న అప్పటి కాలేజీ ఎడ్యుకేషన్ స్పెషల్ కమిషనర్ పండాదాస్ ఆ నియామకాన్ని ఆమోదించిన మాట వాస్తవం కాదా?

4.అయితే మీ వత్తిడి మేరకు పండాదాస్‌తోనే ఆ మరుసటి రోజునే ఆ ఆమోదాన్ని రద్దు చేయిస్తూ ఆదేశాలు ఇప్పించటం వాస్తవం కాదా?

5.జిల్లా సొసైటీ రిజిస్ట్రార్‌పై వత్తిడి తెచ్చి తన వారితో ఉన్న కమిటీని మీరు ఆమోదింప చేసుకుని అక్రమాలకు పాల్పడటం ఎంత వరకు న్యాయం?

6.మీకు అనుకూలంగా అక్రమంగా మార్చుకున్న కమిటీని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రద్దు చేసి పాత కమిటీని పునరుద్ధరిస్తూ ఆదేశాలు ఇవ్వడం వాస్తవం కాదా?

7.హైకోర్టులో వ్యాజ్యాలు నడుస్తున్న ఈవ్యవహారంలో మీరు ఇష్టారాజ్యంగా వ్యవహరించటం అక్రమమేకాక కోర్టు ధిక్కారణ కాదా?

8.మీ వ్యవహారాల్నింటినీ 2017లో అప్పటి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ ఆర్‌వి.కష్ణారావు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ఎందుకు రాయాల్సి వచ్చింది?

9.విజయవాడ భవానీపురంలో డంకన్ టీ వారి 3 ఎకరాల స్థలం కబ్జాలో మీ పాత్ర ఏమిటి?

10.రాజధాని ప్రాంతం ఉండవల్లిలో సొంత టిడిపి నేత స్థలాన్ని ఎవరు కబ్జా చేశారు?

11.గతంలో టిడిపికే చెందిన విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు, అప్పటి ఎంఎల్‌సి బుద్ధా వెంకన్న, ఆనాడు టిడిపిలో ఉన్న వల్లభనేని వంశీమోహన్ ప్రెస్‌మీట్లు పెట్టి ఎండగట్టి, హెచ్చరించిన మాట వాస్తవం కాదా?

12.మీ భూ వివాదాలు, ఆర్థిక వ్యవహారాలపై అన్ని రకాల మీడియాల్లో వార్తలు, కథనాలు వచ్చిన మాట వాస్తవం కాదా?

13.ఎంఎల్ఏగా ఉన్నప్పుడే ఇన్ని వ్యవహారాల్లో కూరుకుపోయిన మీరు ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల ఎంఎల్‌సిగా ఎన్నికైతే మేము ఇంకెన్ని వ్యవహారాలు చూడాల్సి వస్తుంది ?

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
O.S.No. : 3/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Guntupalli Sri Hasitha and 16 others — Defendants

Guntupalli Vijaya Kumar
S/o. late Bhaskara Rao
Aged 54 years
D.No. 3-107/5, Vempativari Street,
Kondapalli - 521 228, Ibrahimpatnam Mandal, NTR District - A.P.

పై నెంబరులో 8వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతివాది వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
O.S.No. : 5/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Babulal L. Shah and 7 others — Defendants

Babulal L. Shah
S/o. Loombchand Ji
D.No. 11-24-350,
Samarangam Chowk
1 town, Vijayawada.
NTR District, A.P.-520001.

పై నెంబరులో 1వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతివాది వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

## గ్రామ పంచాయతీ కార్యాలయం - ఎస్.ఎన్.గొల్లపాలెం

**టెండరు ప్రకటన**

**ఆర్.సి.నెం. నిల్/2025** **ది. 24-2-2025**

కృష్ణాజిల్లా, మచిలీపట్నం మండలం, ఎస్.ఎన్.గొల్లపాలెం గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు నిర్వహించుటకు సీల్డు టెండర్లు ది. 28-2-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 2-30 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర విషయాలు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనగలరు.

| వ.నెం. | పనివివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పారిశుధ్య నిర్వహణకు స్వీపరు పోస్టు - 1 | ది. 1-4-2025 నుండి ది. 31-3-2026 వరకు | రూ. 1000/- |
| 2. | వీధిలైట్లు రిపేరు నిమిత్తం ఎలక్ట్రీషియన్ పోస్టు - 1 | ది. 1-4-2025 నుండి ది. 31-3-2026 వరకు | రూ. 1000/- |

**నోట్:** గ్రామ పంచాయతీ నిధుల నిల్వలను బట్టి నగదు చెల్లించబడును.

**సం/- లోయి హరిబాబు**
**స్పెషల్ ఆఫీసర్**
**గ్రామపంచాయతీ, ఎస్.ఎన్.గొల్లపాలెం**

**సం// బి.వి.సుబ్బారావు**
**పంచాయితీ కార్యదర్శి,**
**ఎస్.ఎన్.గొల్లపాలెం**

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
O.S.No. : 4/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Tarachand L. Shah and 7 others — Defendants

1. Tarachand L Sha
   S/o. Loombchand
   D.No. 11-27-7, Manikondavari Street, 1 town, Vijayawada.
   NTR District, A.P.-520001.
2. Babulal L Sha
   S/o. Loombchand
   D.No. 11-25-350,
   Somaranga Chowk
   1 town, Vijayawada.
   NTR District, A.P.-520001.
3. Pedarla Raja Babu
   S/o. late Venkata Subbaiah
   D.No. 30-20-2, Old Empolyment Office Street, Seetharamapuram, Vijayawada. NTR District, A.P.-520002.
4. Pedarla Vinayaka Rao
   S/o late Venkata Sbbaiah
   D.No. 30-20-2, Old Empolyment Office Street, Seetharamapuram, Vijayawada. NTR District, A.P.-520002.

పై నెంబరులో 1 to 4 ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతి వాదులు వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
O.S.No. : 7/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Sri Hariyanth Dham Jain and 9 others — Defendants

2. Manne Srinivasa Rao
   S/o. late Gopala Krishnaiah
   Aged 68 years
   Near Ganganamma Temple, Ganganamma Temple Street, Gollapudi, Vijayawada Rural Mandal, NTR District A.P.-521225
3. Manne Ramesh
   S/o. late Gopala Krishnaiah
   Aged 66 years
   Near Ganganamma Temple, Ganganamma Temple Street, Gollapudi, Vijayawada Rural Mandal, NTR District A.P.-521225
5. Manne Chandra Sekhar Chatarjee
   S/o. late Venkata Ramarao,
   Aged 66 years
   Near Ganganamma Temple, Ganganamma Temple Street, Gollapudi, Vijayawada Rural Mandal, NTR District A.P.-521225
6. Eswari Bai, W/o. Lakshmana Dass
   Aged 75 years,
   C/o. Seth Mool Chand Tulasi Das bankers, 115 Mint Street, Chennai

పై నెంబరులో 2,3 మరియు 6 ప్రతివాదులు హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతి వాదులు వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
O.S.No. : 6/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Champathlal Babulal Jain and 10 others — Defendants

Champathlal Babulal Jain
S/o. Babulalji Jain
C/o.Mahaveer Mirrors
Opp. to Leela Mahal, Near Old Bus Stand, M.G. Road, Vijayawada.
NTR District A.P.-520002.

పై నెంబరులో 1వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతివాది వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

**NOTICE**

Before the Honourable Andhra Pradesh State Wakf Tribunal at Kurnool
I.A. No.: 19/2024 in O.S.No. : 3/2024

Between:
Mazlum Sha Darvesh Takia & Masjid - Wakf, Rep. by its Mutavalli, Syed Gulam Gouse — Plaintiff
And
Babualal L. Shah and 7 others — Defendants

St. Ann's Society, Scared Heart Provincialate of the Society of Sisters, Guntupalli
Rep by Garacy P. Antony, D/o. Poruthur Anthony, Aged 68 years, D.No. 5-97, Guntuapalli (V), Ibrahimpatnam (M), NTR Dist, A.P. — Respondent

పై నెంబరులో 18వ రెస్పాండెంట్ / ప్రతివాది హాజరు నిమిత్తం ది.07-03-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున, పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా తేదీ నాడు పై కోర్టు నందు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షంగా కోర్టు వారు తీర్మానించగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-03-2025

ఇట్లు
**Mohammad Aarif,** Advocate
Machavaram, Vijayawada - 4
Cell : 9848333233

# లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయండి

మోపిదేవిలో...

**ప్రజాశక్తి-మోపిదేవి:** ఈ నెల 27న జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల ఎంఎల్‌సి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మోపిదేవి మండలంలోని బొబ్బర్లంక, బండి కోళ్లంక గ్రామాల్లో సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, కౌలు రైతు సంఘం నాయకులు మరీదు సురేష్‌బాబు, బెజవాడ నాగేశ్వరావు, బెజవాడ రామారావు, పులివర్తి నాగమల్లేశ్వరరావు కొమ్ము జయ తదితరులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

**చల్లపల్లి (మొవ్వ):** మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థలలో ఓటు కలిగి ఉన్న వారిని మంగళవారం ప్రజా సంఘాల నాయకులు కలిసి లక్ష్మణరావుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల కనకారావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి కరుణాకర్, రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు పాల్గొన్నారు.

**గన్నవరం:** గన్నవరం గౌడ్ పేటలో నాయకులు ప్రచారం చేశారు. గౌడ పేట, రామ్ నగర్, రాయనగర్, యాదవుల పేట, ఏరియాలో పట్టభద్రులను

గన్నవరంలో...

కలిసి కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు సాంబశివరావు, నాగేశ్వరరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఉదయ భాస్కర్‌రావు, సాంబశివరావు, తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు సహకారం : విక్కుర్తి

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** పెన్షనర్స్ అసోసియేషన్‌కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మంగళవారం దివి యూనిట్ అధ్యక్షులు ఎం.రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. పెన్షనర్స్ అసోసియేషన్‌కు అన్నివేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన కాశీభట్ల నాగేశ్వరరావు కార్యక్రమంలో శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షులు ఆర్ రాధాకృష్ణ, కోశాధికారి ఆర్ నాగేశ్వరరావు, సభ్యులు కే సుధాకర్‌రావు, గురవయ్య, కోటేశ్వరరావు, నాగభూషణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వపరంగా చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఫైర్, లేబర్ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలు మార్చి రెండో తేదీ నుండి ప్రారంభం కానున్నాయన్నారు. గ్రామాలు పట్టణాలు, నగరపాలక సంస్థ పరిధిలో మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తెల్లవారుజామునే ముస్లిం సోదరులు మసీదులకు వెళ్లి నమాజ్ జరుపుకుంటారని ఆ సమయంలో విద్యుత్తుకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రార్థన సమయానికి ముందే నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకం కలగకుండా మసీదుల వద్ద విద్యుత్తు లైనులను తనిఖీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మసీదుల వద్ద శాంతి భద్రతలను పర్యవేక్షించాలన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆహార సామాగ్రి కొనుగోలు చేయడానికి దుకాణాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, అడిషనల్ ఎస్పీ వి.వి నాయుడు, ఉన్నారు.

## రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ప్రజాశక్తి గుడివాడ :** ప్రతి రైతు విధిగా వారి వివరాలను రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటి డైరెక్టర్ కె జ్యోతిరమణి, పేర్కొన్నారు. మంగళవారం గుడివాడ రూరల్ మండలం బిళ్లపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రమణి మాట్లాడుతూ మండలంలో 4500 మంది సొంత పొలం కలిగిన రైతులు ఉంటే ఇప్పటి వరకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమంలో 3004 మంది రైతులు మాత్రమే నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోపు మిగిలిన రైతులు కూడా నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ రమాదేవి మాట్లాడుతూ మినుము పంటలో ప్రతి రైతు సస్య

రక్షణ చర్యలు తీసుకుని మంచి దిగుబడి వచ్చేల చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి ఎడిఎ కె.శ్రీనివాస్, డిఆర్‌సి ఏఓ పద్మజ, మండల వ్యవసాయాధికారి బి.అనంతలక్ష్మీ, ఎఇఓ అనూష, గ్రామంలోని రైతులు రాంపండు, కనపర్తి నాగమల్లేశ్వరరావు, కారె వెంకట కృష్ణ, గుజ్జర్లమూడి వీర నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ విజయ్‌కుమార్‌కు సత్కారం

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** ఇటీవల మదర్ థెరిసా జాతీయ విశిష్ట సేవ పురస్కారం అందుకున్న పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్‌ను అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు ఇలాంటి పురస్కారాలు మరింత బాధ్యత పెంచుతాయని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పురస్కారాలు మరిన్ని అందుకోవాలని అభినందించారు. చిన్న వయసులో పంచాయతీ బాధ్యతలు చేపట్టి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకున్న విజయ్‌కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌ను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, గరికపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలకుర్తి పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు, వైసిపి మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు అవనిగడ్డలో నిర్వహించారు. మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రశేఖర్ స్వగృహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు డాక్టర్ శ్రావణి సింహాద్రి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నలకుర్తి పృధ్వీరాజ్, పార్టీ నాయకులు రాజనాల మాణిక్యాలరావు, కమ్మిలి రాజా, కమ్మిలి శ్రీరామ్మూర్తి, గరికపాటి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి-గన్నవరం:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 27వ తేదీ ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ జరుగుతుందని తహసిల్దార్ వెంకట శివయ్య మంగళవారం తెలిపారు. అర్హత కలిగిన అన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ప్రాధాన్యతను చాటుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాటశాలలో నాలుగుపోలింగ్ కేంద్రాలు నెంబర్122, 123, 124, 125 ఉన్నాయని చెప్పారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా, మరియు సమగ్రంగా జరిగేలా అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ ఐడీ కార్డు,ఆదార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. **గుడ్లవల్లేరు:** ఈనెల 27వ తేదీ జరగబోయే ఉఔష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తాసిల్దార్ బి.లోకరాజు తెలిపారు. స్థానిక చాపరాల సత్యనారాయణ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంగళవారం తెలిపారు. రెండు పోలింగ్ కేంద్రాలకు నిర్వహణకు పదిమంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 1481 మంది వాటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఐ శివకుమార్, వీఆర్వోలు ప్రకాష్, వెంకన్న, రవి, మల్లికార్జునరావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలి : గౌతమ్

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని కోడూరు, చల్లపల్లి మండల కేంద్రాల్లో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలని వైసిపి అభిమాని యువ నాయకులు బడే గౌతమ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయని, వేసవి వచ్చిందంటే పూరిళ్లు, గడ్డివాములు పట్టుకొని అగ్నికి ఆహుతి ఉంటాయని, దీంతో రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలకు ఒక అవనిగడ్డలో మాత్రమే అగ్నిమాపక కేంద్రం ఉందని, వేర్వేరు చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఉన్న ఒక్క ఫైర్ ఇంజన్ అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకునే సరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుందని చెప్పారు. అందువల్ల ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి మండలాలకు కూడలిగా ఉన్న చల్లపల్లిలో ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని, 13 పంచాయతీలు కలిగి ఎక్కువగా శివారు గ్రామాలు ఉన్నందున కోడూరులో ఒక అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

## శివరాత్రికి పెద్దకళ్లేపల్లి ముస్తాబు

**ప్రజాశక్తి-మోపిదేవి:** మహాశివరాత్రిని పురస్కరించుకుని దక్షిణ కాశీగా పేరుగాంచిన పెద్దకళ్లేపల్లి ముస్తాబైంది. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చూసుకుంటున్నట్లు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పేర్కొన్నారు. పంచాయతీ, పోలీస్, ఆరోగ్య సిబ్బంది అందర్నీ సమన్వయం చేసుకుని యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కృష్ణా నదిలో పుణ్య స్నానాలు చేసేందుకు స్నానఘాట్లను పటిష్టంగా నిర్మించారు. అవనిగడ్డ డిఎస్‌పి శ్రీవిద్య పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, అవనిగడ్డ సిఐ యువకుమార్ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు. పెదకళ్లేపల్లి సర్పంచ్ అర్జ సంధ్యారాణి పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, పాగోలు కార్యదర్శి పిరాటి రాంబాబు, కొక్కిలిగడ్డ కొత్తపాలెం కార్యదర్శి కె రామ కోటేశ్వరరావు తాత్కాలిక గదుల నిర్మాణంలో నిమగ్నమయ్యారు.

# వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

## కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్

మాట్లాడుతున్న మంత్రి సుభాష్

**ప్రజాశక్తి-చల్లపల్లి:** గత వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. మంగళవారం చల్లపల్లిలోని వివేకానంద డిగ్రీ కళాశాల, విజయ హైస్కూల్ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తీరు గమనించి రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ప్రతిపక్ష హోదా కావాలనడం ఆయన మానసిక స్థితికి నిదర్శనమన్నారు. విమర్శలు స్వీకరించలేని, ఓటమిని జీర్ణించుకోలేని వైఖరి జగన్మోహనరెడ్డిది అన్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చట్టసభల గౌరవాన్ని నిలబెట్టకుండా బూతులతో అపహాస్యం చేసిన వైసీపీ పాలన గమనించిన విద్యావంతులు, సామాన్య ప్రజలు కూటమి అభ్యర్థులకు 93 శాతం విజయాన్ని అందించారన్నారు. ప్రజాభిమానం కోల్పోయి పదకొండు సీట్లకే పరిమితమైన జగన్ ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తొలిసారి వ్యతిరేకించి ఆ చట్టం రద్దుకై పోరాడిన ఘనత న్యాయవాదులకే దక్కిందన్నారు. సామాన్య ప్రజలను ఇంకా మభ్య పెట్టాలని జగన్ ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఘోర పరాజయం పొందినా జగన్ ఆలోచనా విధానం మారలేదని, జనం తిరస్కరించినా జగన్ తీరు మార్చుకోవట్లేదన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్‌ఆర్‌ఐ బొబ్బా గోవర్ధన్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు పాల్గొన్నారు.

## నందిగామ సబ్ కోర్టు జడ్జిగా ప్రసన్న బాధ్యతలు

**ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ సీనియర్ సివిల్ జడ్జి సబ్ కోర్టు జడ్జిగా సత్య లక్ష్మి ప్రసన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రుబాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల పరిచయం చేసుకుని స్వాగతం పలికారు. జడ్జి సత్య లక్ష్మి ప్రసన్నను బార్ ఎగ్జిక్యూటివ్ బాడీ, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యదర్శి అద్దంకి మణి బాబు , వైస్ ప్రెసిడెంట్ కురగంటి కష్ణంరాజు, లైబ్రేరియన్ విజయ, ట్రెజరర్ చాటగడ్డ రవి, స్పోర్ట్స్ కల్చర్ రామారావు, బండారు సుధాకర్ రావు, మార్కండేశ్వర రావు , నంద్రు శ్రీరామ్మూర్తి, కన్నెకంటి జీవరత్నం, చెరుకుపల్లి రామారావు, షేక్ కరీముల్లా, మన్యం నారాయణ రావు, కాట్ర సత్యనారాయణ, మట్టా ప్రసాద్, బొందలపాటి రామకష్ణ, పింగళి నరసింహారావు, దాసరి వెంకటేశ్వర రావు, మహిళా న్యాయవాదులు ఆశ, అనురాధ, లక్ష్మి ,ఎన్ క్రాంతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## జెఎస్‌డబ్ల్యూ సంస్థకు అవార్డు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మంసజ్జన్ జిందాల్ కు బెస్ట్ అవార్డు లభించిందని సంస్థ ప్రతినిధి కె.రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిందాల్ నాయకత్వంలో జె ఎస్ డబ్ల్యూ సంస్థ మంచి అభివద్ధి సాధించిందని అన్నారు. జె ఎస్ దబ్లు తన వార్షిక ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని దాదాపు మూడు రెట్లు పెంచి 39 మిలియన్ టన్నులు చేరుకుందని అన్నారు. అదే సమయంలో ఇంధనం , సిమెంట్ తయారీలో కూడా సంస్థ గ్రూప్ మంచి అభివద్ధి సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా సంస్థకు దశాబ్దపు వ్యాపార నాయకుడు అవార్డు సంస్థ చైర్మన్ కు దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## ప్రస్తావనకు రాని సూపర్ సిక్స్ : నల్లగట్ల

**ప్రజాశక్తి - తిరువూరు :** ఎపి అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేస్తున్న ప్రసంగం సత్యానికి దూరంగా ఉందని వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ విమర్శించారు. మంగళవారం తిరువూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోను తలపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ ఒక్కటైనా ప్రసంగంలో ప్రస్తావించ కపోవడం గమనార్హమని, ఎన్నికల హామీలు ఎప్పటికీ అమలు చేస్తారో కూడా స్పష్టత లేదని స్వామి దాసు ఆరోపించారు. ఎనిమిది నెలల్లో 4 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో చెప్పించిన కూటమి పాలకులు నిరుద్యోగులను వంచించారన్నారు. ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించగా ఏపీపీఎస్సీ మాత్రం ఈపరీక్షల నిర్వ హించి నిరుద్యోగుల్ని గందరగోళపరిచారని స్వామిదాసు ఆరోపించారు.

## బాల్యవివాహాల చట్టాలపై అవగాహన

**ప్రజాశక్తి - వత్సవాయి :** 18 సంవత్సరాల లోపు పిల్లలకు బాల్యవివాహాల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల రక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు అన్నారు, వత్సవాయి మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షమ శాఖ వారు బేటి బచావో భేటీ పడావో ప్రోగ్రామ్‌లో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా బాలల సంవరక్షణ యూనిట్ 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాల చట్టాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు గవర్నమెంటు నెలకు రూ.4వేలు స్పాన్సర్షిప్ కింద ఆర్థిక సాయం అందించారు. బాల్య వివాహాలు వల్లన ఆరోగ్యంగా మానసికం అనేక సమస్యలు వస్తాయని ఎంపిడిఒ నంబూరి రాంబాబు పేర్కొన్నారు. జిల్లా లీగల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ బాలికలు లైంగికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు. ఎన్ఆర్ఇజిఎస్ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాఘవ మాట్లాడుతూ ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ అన్ని చట్టాలపై అవగాహన కలిగి వాటిని అమలు చేసేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ బీబీజాని, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, 200 మంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాలు అరెస్టు



**ప్రజాశక్తి - కంచికచర్ల :** కంచికచర్ల ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న రెండు ముఠాలను కంచికచర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు వారి వద్ద నుండి సుమారు 5 కేజీల గంజాయితో పాటు 40కి పైగా సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిగామ ఎసిపి ఏబీజీ తిలక్ మాట్లాడుతూ కంచికచర్ల మండలం నక్కలంపేట గ్రామ శివారు స్మశానం సమీపంలో, ఇతర ప్రాంతాల నుండి గంజాయి తీసుకువచ్చి ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నారని సమాచారం అందిందన్నారు. తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. 9 మంది వ్యక్తుల్లో నలుగురు మైనర్లు ఉన్నారన్నారు. కంచికచర్లకు చెందిన ఒక బాలుడు తోపాటు పరిటాల గ్రామానికి చెందిన బంక రాజేష్, పిట్ట సురేష్, కంచికచర్లకు చెందిన షేక్ సల్మాన్, గొట్టుముక్కల గ్రామానికి చెందిన దమ్మాలపాటి మురళీకృష్ణ, రెండో గ్రూప్‌కు చెందిన ముగ్గురు మైనర్లతో పాటు కంచికచర్లకు చెందిన షేక్ గాలిషా పట్టుబడ్డారన్నారు. రెండు గ్రూపుల వద్ద సుమారు ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. వాటి విలువ రూ.42,500 లు ఉంటుందని, రెండో గ్రూపు వద్ద బజాజ్ ఏపీ 40 క్యూ 7516 నెంబర్ గల ద్విచక్ర వాహనంతో పాటు మొత్తంగా 46 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామని ఎసిపి తెలిపారు. రెండో గ్రూపులో ఉన్న మైనర్లు సెల్‌ఫోన్లు దొంగలిస్తూ వాటిని అమ్మి వచ్చిన డబ్బులతో గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్‌లో తనిఖీ చేసి బాధితులకు అప్పగిస్తామని ఎసిపి తెలిపారు. ౦ండు కేసుల్లో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ వై.వేణు, కానిస్టేబుల్ ఈ. మురళి, జి అశోక్, జి నాగమల్లేశ్వరరావు, బి ఉపేంద్ర, వి.వీరబాబు, లను నగదు రివార్డులతో సత్కరించారు. సమావేశంలో సిఐ డి.చవాన్, ఎస్ఐ బి.రాజు పాల్గొన్నారు.

# విజయవంతంగా 100 రోబోటిక్ యురాలజీ సర్జరీస్

వివరాలు తెలుపుతున్న డాక్టర్ ప్రియతమ

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** ప్రముఖ యూరాలజీ ఆసుపత్రుల్లో ఒకటైన ప్రశాంత్ హాస్పిటల్, 100 రోబోటిక్-సహాయక యూరాలజికల్ సర్జరీలను పూర్తి చేసినట్లు ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ ప్రియతమ కాసరనేని తెలిపారు. నగరంలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. తాము నిర్వహించిన 100 శస్త్రచికిత్సల్లో 40 సంక్లిష్టమైన పాక్షిక నెఫ్రెక్టమీలు కూడా ఉన్నాయన్నారు. ఇక్కడ సర్జన్లు శస్త్రచికిత్స సమయంలో ఆరోగ్యకరమైన కణజాలానికి హాని కలిగించకుండా, మూత్రపిండాల పనితీరును కాపాడే రీతిలో చికిత్స చేశారని తెలిపారు. ఈ విధానం, డయాలసిస్ అవసరం వంటి దీర్ఘకాలిక సమస్యల సంభావ్యతను తగ్గించింది అని, తద్వారా రోగుల జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. 'మేము రెండు దశల రోబోటిక్-సహాయక ప్రక్రియను నిర్వహించామని, మొదట ఎడమ పాక్షిక నెఫ్రెక్టమీ అనంతరం రెండు వారాల తర్వాత కుడి పాక్షిక నెఫ్రెక్టమీని 60 ఏళ్ల పనిచేసే వర్కింగ్ ప్రొఫెషనల్, ఇద్దరు పిల్లల తండ్రికి చేసామని తెలిపారు. రోబోటిక్-సహాయక శస్త్రచికిత్స ప్రమాదాలను తగ్గిస్తుందని త్వరగా కోలుకోవడానికి వీలు కల్పిస్తుంది అన్నారు.. మరొక అద్భుతమైన సందర్భంలో, తరచుగా మూత్ర ఇన్ఫెక్షన్లు, అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న ఆరు నెలల శిశువుకు యూరిటెరోపెల్విక్ జంక్షన్ (యుపిజె) అడ్డంకి ఉన్నట్లు నిర్ధారణ అయింది. అధునాతన డావిన్సీ రోబోటిక్ వ్యవస్థను ఉపయోగించి, అడ్డంకిని తొలగించడానికి, అతి తక్కువ కోతతో తాము ఖచ్చితమైన ప్రక్రియను నిర్వహించామని తెలిపారు. శిశువు సజావుగా కోలుకుందని, 24 గంటల్లోపు ఆహారం తిరిగి తీసుకోవటం ప్రారంభించిందని మూడు రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యిందని తెలిపారు. ఈ విజయంపై ప్రశాంత్ హాస్పిటల్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ ధీరజ్ కాసరనేని మాట్లాడుతూ, "తాము అధునాతన డావిన్సీ రోబోటిక్ టెక్నాలజీని స్వీకరించడానికి ముందు, చాలా కేసుల్లో పాక్షిక నెఫ్రెక్టోమీల వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమయ్యే చోట లాపరోస్కోపిక్ సాధనాల్లోని పరిమితుల కారణంగా చాలాసార్లు మూత్ర పిండాలను పూర్తిగా తొలగించడానికి దారితీశాయన్నారు. చికిత్స అనంతర ఆసుపత్రి బస తక్కువ గా ఉండటం వంటి అదనపు ప్రయోజనాలను కలిగిస్తున్నామని అన్నారు. రోగులను వేగంగా కోలుకునేలా చూస్తున్నామని అన్నారు.

## మహాశివరాత్రికి భారీ ఏర్పాట్లు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఫెర్రీ పవిత్ర సంగమానికి మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పుణ్య స్నానాలు ఆచరించడానికి యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను కొండపల్లి మున్సిపల్ కమిషనర్ ఎ.రమ్య కీర్తన ఈ ఏర్పాట్లను పరిశీలించారు పుణ్య స్నానాలకు ఆచరించేందుకు ఏర్పాట్లు చేయమని అధికారులకు ఎమ్మెల్యే వసంత సూచించారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ప్రాంతం లో శివరాత్రి ఏర్పాట్లను కూటమి నేతల తో కలిసి పవిత్ర మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## తిరునాళ్ళ ఏర్పాట్లు పరిశీలన

**నందిగామ :** నందిగామ మండలంలో దాములూరు (కూడలి) దక్షిణ కాశీగా పేరుగాంచిన సంగమేశ్వర స్వామి తిరుణాల పురస్కరించుకొని తిరునాళ్లకు ఏర్పాట్లు నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కార్ పార్కింగ్, వాహనాల రాకపోకల పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. యాత్రికు లకు తాగునీరు సదుపాయం అన్నదానం కార్యక్రమం ఉంటుందని దేవస్థాన ఇఒ నరసిం హ మూర్తి తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి28 వరకు జరిగే నాలుగు రోజులు జరిగే ఉత్సవాలకు ఆయా శాఖల అధికా రుల ద్వారా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు.

## విజ్ఞాన్ హైస్కూల్ వార్షికోత్సవం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ కాకాని నగర్ బ్రాంచ్‌లో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు విజ్ఞాన్ వైభవ్ ప్రోగ్రాం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. సుమారు 70 మందికి పైగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి, సెల్‌ఫోన్ అవసరమై నంత వరకే వినియోగించాలి, మన దేశంలో రైతు, జవాన్ విలువలను తెలియజేసే వివిధ రకాల స్కిట్‌లు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడారు. ఎన్‌సిసి, ఐఐటిలలో శిక్షణ వంటి ఎన్నో హంగులను తమ విజ్ఞాన్ విద్యాసంస్థ కలిగి ఉందన్నారు.

# అన్ని రంగాల్లో నైపుణ్యంపై విద్యార్థులకు శిక్షణ

**ఎస్‌ఎస్‌ఎస్ ట్యూషన్ పాయింట్ అధినేత కె.నరేంద్రకుమార్**

**విజయవాడ :** ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థినీ విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధికి చదువు పరంగా చర్యలు తీసుకుంటున్నామని విజయవాడ మధురానగర్ (మెయిన్‌రోడ్డు పెట్రోలు బంకు ఎదురు)లోని ఎస్ఎస్ఎస్ ట్యూషన్ పాయింట్ అధినేత కె.నరేంద్రకుమార్ చెప్పారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ తమ కేంద్రం ద్వారా ప్రత్యేక కోచింగ్ అందజేస్తున్నామన్నారు. స్టేట్, సిబిఎస్ఇ సిలబస్‌లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ఏ మాత్రం ఇబ్బందిపడకుండా చదువులో బాగా వెనుకబడిన విద్యార్థులను సైతం తమ ట్యూషన్ కేంద్రానికి తీసుకొస్తే వారిని ప్రోత్సహించి మళ్లీ ముందుకు రావటానికి కృషిచేస్తామన్నారు. చదువుకు మంచి ప్రోత్సాహం, వాతావరణం కుటుంబ సభ్యుల నుంచి ఆదరణ అవసరమన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థి చదువుకోవటానికి అవసరైన సదుపాయాలు కల్పిస్తే వారు మంచిగా రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఏ కారణం చేతనైనా చదువు మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికోసం ఆంధ్రప్రదేశ్ ఓపెన్‌స్కూల్ సొసైటీ (ఎపిఒఎస్ఎస్) ద్వారా పదోతరగతి వరకూ చదువుకోవటానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. పదోతరగతి పూర్తయి ఇంటర్ చదవలేని వారికి కూడా ప్రయివేటుగా ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా పరీక్షలు రాయటానికి అవకాశం ఉందన్నారు. ఇంటర్, పదోతరగతికి తాము ప్రత్యేకంగా శిక్షణలు ఇచ్చి ఆయా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చదువులో నిరంతరం ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రణాళికాబద్ధంగా వారిని పరీక్షలకు సన్నద్ధత చేయటం ద్వారా వారు సులభంగా పరీక్షలు రాసి అందులో ఉత్తీర్ణత సాధించటానికి అవసరమైన గైడెన్స్‌ను సైతం అందిస్తున్నామన్నారు. ఆంధ్రా, ఆచార్య నాగార్జున యూనివర్శిటీల సౌజన్యంతో డిగ్రీ, పీజీలోని అన్ని కోర్సులకు ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ట్రిపుల్ ఎస్ ట్యూటోరియల్స్ ద్వారా ఓపెన్ పరీక్షలు రాయటానికి ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. ఎస్ఎస్ఎస్ ట్యూషన్ పాయింట్ ద్వారా ఎల్‌కెజి నుంచి డిగ్రీ వరకూ ప్రత్యేకంగా ట్యూషన్లు ఏర్పాటుచేశామన్నారు. కిడ్స్ బ్లోసమ్ డే కేర్‌లో రెండు నుంచి మూడున్నర సంవత్సరాల పిల్లలకు ఎసి తరగతులు ఉన్నాయన్నారు. నర్సరీ, ఎల్‌కెజి, యుకెజిలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఎల్‌కెజి నుంచి డ్రిగీ వరకూ అన్ని సబ్జెక్టులకు ట్యూషన్ సదుపాయం ఉందన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకూ ట్యూషన్ చెబుతామన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకూ ట్యూషన్‌ను ఏర్పాటుచేశామన్నారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ సప్లిమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. చదువులో బాగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులను సైతం గుర్తించి వారు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దు తామన్నారు.

**సమ్మర్‌కు ప్రత్యేక బ్యాచ్‌లు**

హిందీకి ప్రత్యేక తరగతులు కూడా ఉంటాయన్నారు. ప్రాథమిక నుంచి ప్రవేశిక వరకూ ఈ తరగతులు కొనసాగుతాయన్నారు. సమ్మర్‌లో చదువులో బాగా వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణలు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ తరగతులు కొనసాగుతాయన్నారు. పాలిటెక్నికల్, ఎపిఆర్‌జెసి ప్రవేశపరీక్షలకు కూడా ప్రత్యేక తరగతులు ఉంటాయనీ, వీటి కోసం బ్యాచ్‌లను ఏర్పాటుచేస్తామన్నారు. వేసవిలో చేతిరాత, డ్రాయింగ్,చెస్ ప్రత్యేక తరగతులను సైతం నిర్వహించటానికి ఏర్పాట్లుచేస్తున్నామన్నారు. వివరాలకు తమ సెల్ : 9014907697లో సంప్రదించాలని కోరారు.

# ప్రచారానికి తెర

## రేపే ఎంఎల్‌సి ఎన్నికలు

**ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. సుమారు నెల రోజులపాటు అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహించారు. రెండు జిల్లాల పరిధిలోని 33 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 3 లక్షల 47 వేల 116 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలకు మొత్తం 483 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్యే జరగనుంది. 25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆరోజు నాలుగు గంటల వరకు మద్యం అమ్మకాలను ఎన్నికల సంఘం నిషేధించింది. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లకు ఎక్సయిజ్ అధికారులు సీలు వేశారు. మరోపక్క ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు మొదలెట్టింది. ఎంఎల్‌సి ఎన్నికల బరిలో 25 మంది అభ్యర్థులున్నారు. ప్రధానంగా ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. నామినేషన్ల ఘట్టానికి ముందే అభ్యర్థులు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. నామినేషన్ల అనంతరం ప్రచార ఉధృతి పెంచారు. ప్రచార పర్వంలో భాగంగా ఉమ్మడి జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు పర్యటించారు. వివిధ తరగతుల వారిని కలిశారు. ఆయన తరపున ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాలు ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. ఆయా సంఘాల నాయకులు పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్సీగా లక్ష్మణరావు ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, స్కీం వర్కర్లు, రైతు, కౌలు రైతుల సమస్యలపై శాసన మండలి వేదికగా చేసిన కృషిని వివరిస్తూ వివిధ రూపాల్లో ప్రచారం సాగించారు. హుందాగా ప్రచారం సాగించారు. కూటమి నేతల ప్రచారం దీనికి భిన్నంగా సాగింది. తొలుత రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ కొందరు ప్రజాప్రతినిధులు, నేతలు ప్రచారం చేశారు. మరికొందరు నేతలు లక్ష్మణరావుపై వ్యక్తిగత దూషణలకు దిగారు. వ్యక్తిత్వ హననానికి దిగారు. దీనిపై లక్ష్మణరావు ఫిర్యాదు కూడా చేశారు. అంతేగాక లక్ష్మణరావుపై చేస్తున్న తప్పుడు ప్రచారం ఆలపాటికి ప్రతికూలంగా మారింది.

# బుల్లెట్ అదుపుతప్పి ఇద్దరు దుర్మరణం

## మరొకరికి గాయాలు : బంధువు అంత్యక్రియలకు వెళుతుండగా ప్రమాదం

**ప్రజాశక్తి - కంచికచర్ల :** బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ముగ్గురు యువకులు బుల్లెట్‌పై వెళుతుండగా, అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనటంతో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న అబ్దుల్ నిమ్రాన్ (27), హుస్సేన్ కరీముల్లా (28), ఫరీద్ బెన్ ముగ్గురూ కృష్ణాజిల్లా ఉయ్యూరు సమీపంలోని తమ బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సోమవారం అర్ధరాత్రి బుల్లెట్‌పై విజయవాడవైపు వస్తున్నారు. హైదరాబాద్ నుండి సుమారు 5 గంటలపాటు ప్రయాణించారు. మరో గంటన్నరలో గమ్యస్థానానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున కంచికచర్ల మండలం కీసర సమీపంలోని ఎన్ఎస్‌పి కెనాల్ వద్దకు రాగానే వారు ప్రయాణిస్తున్న బుల్లెట్ అదుపుతప్పి కెనాల్ డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ నిమ్రాన్, హుస్సేన్ కరీముల్లా తలలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మరణించారు. ఫరీద్ బెన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరు ముగ్గురూ స్నేహితులు. మృతుల్లో హుస్సేన్, కరీముల్లా కృష్ణాజిల్లా కత్తివెన్ను మండలం చినపాండ్రాక గ్రామం. హైదరాబాద్‌లో స్నేహితులతో కలిసి రోజువారీ పనులు చేస్తుంటారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.రాజు తెలిపారు.

మృతులు నిమ్రాన్, హుస్సేన్

గాయపడిన ఫరీద్ బెన్

## రైతు విశిష్ట సంఖ్య నమోదు

**ప్రజాశక్తి-చల్లపల్లి:** ప్రతి రైతు తమ పొలం ఉన్న గ్రామంలో వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్ ఐడి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి సాయి సింధు తెలిపారు. మండల పరిధిలోని యార్లగడ్డలో మంగళవారం రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎం కిసాన్ లబ్ధిదారులు తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పొలాలు ఉన్న ఏదైనా ఒక గ్రామంలో నమోదైతే సరిపోతుందని అన్నారు. ఈ ఫార్మర్ ఐడి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం యొక్క రైతు రాయితీ పథకాలకు అర్హులు కాగలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అనూష, దైవిక సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ

**ప్రజాశక్తి-చల్లపల్లి:** వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లిలోని కోట వెంకట సుబ్బారావు ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆశ్రమంలో తొలుత కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి చల్లపల్లి మండల యువజన అధ్యక్షులు వెనిగళ్ళ తారక జగదీష్, పురిటిగడ్డ, వక్కలగడ్డ గ్రామపంచాయతీ సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరు ఉమా, జిల్లా నాయకులు మత్తి రాంబాబు, వృద్ధాశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహన్ వు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

**ప్రజాశక్తి-గుడివాడ:** లక్ష్యాన్ని చేరాలంటే శ్రమతో కూడిన పట్టుదల ఎంతో అవసరమని టూటౌన్ సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక సత్యం బేకరి సమీపంలోని శ్రీనిధి కోచింగ్ సెంటర్‌లో డియస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వారంలో జరిగే కాంపిటీషన్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శ్రీకృష్ణ యాదవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను టూటౌన్ సిఐ నాగప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైందన్నారు. బిఇడి చదివిన విద్యార్థులు డిఎస్సీ కోచింగ్ కోసం ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి కోచింగ్ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జాజుల మునీంద్ర, సుమా, నార్ని వెంకటరామారావు, యాదవ సేవా సంఘం సభ్యులు కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాలకు సహకరించాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ)**

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులతో పాటు ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో శానిటేషన్ పనులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొడి, తడి చెత్తలను వేరు చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో తడి చెత్త నుండి వర్మీ కంపోస్టు తయారు చేయడం జరుగుతుందని, పొడి చెత్తను రీ సైక్లింగ్‌కు పంపిస్తామని చెప్పారు. ప్రతి ఇంటిలో సాధ్యమైనంత వరకు వారి పెరటిలోనే తడి చెత్తతో హోమ్ కంపోస్టు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే మచిలీపట్నం నగరపాలక సంస్థ, కొన్ని పురపాలక సంఘాలలో ఈ ప్రాసెస్ జరుగుతోందని, ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. అధికారులతో పాటు ప్రజలు శానిటేషన్ వైపు అడుగు ముందుకు వేస్తే పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలు, జిల్లాగా తయారు చేసుకోవచ్చన్నారు. భవిష్యత్ తరానికి కలుషితం లేని వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

## తడి, పొడిచెత్త సేకరణపై శిక్షణ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** తడి, పొడి చెత్త సేకరణపై గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల కార్మికులకు గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ జి సంపత్ కుమారి మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే వేరుచేసి తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ విజయ సారధి, గుడివాడ ఈవో పీఆర్డీ విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు.

## కరాటేలో సాత్విక్ ప్రతిభ

**ప్రజాశక్తి-గన్నవరం:** జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఇండియా ఓపెన్ కరాటే డో ఛాంపియన్ షిప్ పోటీల్లో సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో6వ తరగతి చదువుతున్న బద్రి సాత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరచి టీం కటా విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించాడు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన పోటీలలో ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా సాత్విక్‌ను సూరంపల్లి పాఠశాల హెచ్ఎం హరిశరణ్, పిఇటి శాంతికిరణ్ అభినందించారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఇద్దరు ఎంపిక

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** స్థానిక సంత రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు పాఠశాల అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి సునీత, ఎన్ అలేఖ్య నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను డిఇఒ రామారావు, గుడివాడ, పామర్రు ఎంఈఓలు జి.జగన్మోహనరావు ఎంఈఓ-2 గోపాలరావు అభినందించారు.

## సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-నాగాయలంక:** గంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చోరగుడి సుధాకరరావు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 10వ తేదీ నుంచి పది రోజుల పాటు సూర్యోదయం వేళలో గర్భాలయంలోని శివలింగాన్ని సూర్య కిరణాలు అభిషేకిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు కొల్లిపర భార్గవ తెలిపారు. సూర్యకిరణాల కాంతికి గర్భాలయంలోని శివలింగం స్వర్ణకాంతులతో ప్రకాశవంతంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు కొక్కిలిగడ్డ భాస్కరరావు పద్మావతి దంపతులు, రామచంద్రరావు, నాగరాజు దంపతులు మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్వామివార్లను అమ్మవార్లను పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెలుగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ శుక్రవారం రాత్రి వరకు విరామం లేకుండా మహాశివరాత్రి వేడుకలకు వచ్చే వేలాది యాత్రికులకు నిర్వాహకులు అవిశ్రాంతంగా అన్నదానం చేయనున్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** మార్చి ఒకటి నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉయ్యూరులో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీవైఈవో ఐ.పద్మారాణి తెలిపారు. 2,425 మంది ప్రథమ, 1918 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మండల పరిధిలో ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉయ్యూరులో శ్రీశ్రీనివాస, ఏజీ అండ్ ఎస్‌జీఎస్, నారాయణ, విశ్వశాంతి జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉయ్యూరు ఉన్నత పాఠశాల, ఫ్లోరా స్కూల్, రవీంద్రభారతి స్కూల్లో కేంద్రాలు ఏర్పాటు చేశామని, 669 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

# విచ్చలవిడిగా బెల్ట్ షాపులు

మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రభుత్వం టెండర్ విధానం ద్వారా మూడు మద్యం షాపులను కేటాయించింది. టెండర్లో షాపులను కైవసం చేసుకున్న గుత్తేదారులు రొయ్యూరు, తోట్లవల్లూరు, యాకమూరు గ్రామాలలో షాపులు నిర్వహిస్తున్నారు. అధికారికంగా మూడు షాపులు ఉన్నప్పటికీ మండలంలో 16 గ్రామాలలో ఒక్కో ఊర్లో అనధికారికంగా 10 నుంచి 15 బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఇవి కాకుండా కొంతమంది ద్విచక్ర వాహనాల పైన వినూత్న రీతిలో తిరుగుతూ మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.

- రాత్రింబవళ్లు మద్యం అమ్మకాలు
- షాపుల వద్దే సిట్టింగులు
- మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

క్వార్టర్ బాటిల్ రేటు షాపు వద్ద రూ 200 ఉండగా బెల్ట్ షాపు వద్ద రూ. 250 అమ్ముతున్నారు. షాపు వద్దకు వెళ్లలేని వారు, రాత్రుళ్ళు మద్యం అవసరమైన వారు బెల్ట్ షాపు దారుల వద్దరూ.50 అదనంగా చెల్లించి తాగుతున్నారు. మరి కొంతమంది స్కూటీ లోని సీటు కింద మద్యం బాటిళ్లను సరఫరా చేస్తూ రోడ్ల వెంబడి అమ్ముతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మహిళలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలుపుతున్నారు. ఇళ్ల మధ్యలో ఉండటం బెల్ట్ షాపులు నిర్వహించడం వలన తెల్లార్లు భయభ్రాంతులతో గడపవలసి వస్తుందని మహిళలు అంటున్నారు.

బద్రిరాజుపాలెంలో ప్రముఖ దేవాలయం సమీపంలో రెస్టారెంట్ నిర్వహించి అందులో మద్యం అమ్మకాలు సాగిస్తూ, సిట్టింగులు పెట్టి తాగడం జరుగుతుందని భక్తులు తెలుపుతున్నారు. ఇన్ని జరుగుతున్నా మద్యం శాఖకు సంబంధించిన అధికారులు ఒక్కరు ఇటువైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనల ప్రకారం యాకమూరు, తోట్లవల్లూరు, రొయ్యూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం షాపుల వద్ద తాగడానికి పర్మిషన్ లేదు. తాగాలనుకున్నవారు మద్యం కొనుక్కొని అక్కడ నుంచి వెళ్లిపోవాలి. కానీ ఈ మూడు షాపుల వద్ద పెద్ద పెద్ద రేకుల షెడ్లు వేసి, సిట్టింగుకు అనుకూలంగా బల్లలు, టేబుల్లు ఏర్పాటు చేసి నిత్యం వందల మంది తాగుతున్నప్పటికీ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు. ఈ మార్గాలలో నిత్యం వందల మంది అనేక వాహనాల పైన ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ మందుబాబుల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం లేదని దీనికి కారణం అధికారులకు అందుతున్న ముడుపులేనని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రయాణికుల అవస్థలు,గ్రామాలలో బెల్ట్ షాపులు వల్ల ఇబ్బంది పడుతున్న మహిళల అవస్థలను తీర్చాలని కోరుతున్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదు

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రతి రైతు తమ పొలం ఉన్న గ్రామంలో వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్ ఐడి రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి సాయి సింధు తెలిపారు. మండల పరిధిలోని యార్లగడ్డలో మంగళవారం రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎం కిసాన్ లబ్ధిదారులు తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పొలాలు ఉన్న ఏదైనా ఒక గ్రామంలో నమోదైతే సరిపోతుందని అన్నారు. ఈ ఫార్మర్ ఐడి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం యొక్క రైతు రాయితీ పథకాలకు అర్హులు కాగలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏవో అనూష, ద్వైవిక సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లిలోని కోట వెంకట సుబ్బారావు ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. వైసిపి అవనిగడ్డ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆశ్రమంలో తొలుత కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి చల్లపల్లి మండల యువజన అధ్యక్షులు వెనిగళ్ల తారక జగదీష్, పురిటిగడ్డ, వక్కలగడ్డ గ్రామపంచాయతీ సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరు ఉమా, జిల్లా నాయకులు మత్తి రాంబాబు, వృద్ధాశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహన్ వు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ: లక్ష్యాన్ని చేరాలంటే శ్రమతో కూడిన పట్టుదల ఎంతో అవసరమని టూటౌన్ సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక సత్యం బేకరి సమీపంలోని శ్రీనిధి కోచింగ్ సెంటర్లో డియస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వారంలో జరిగే కాంపిటీషన్ పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శ్రీకృష్ణ యాదవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను టూటౌన్ సిఐ నాగప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైందన్నారు. బిఇడి చదివిన విద్యార్థులు డిఎస్సీ కోచింగ్ కోసం ఇతర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి కోచింగ్ తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జాజుల మునీంద్ర, సుమా, నార్ని వెంకటరామారావు, యాదవ సేవా సంఘం సభ్యులు కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాలకు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ)

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులతో పాటు ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ అన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో శానిటేషన్ పనులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొడి, తడి చెత్తలను వేరు చేయాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో తడి చెత్త నుండి

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

వర్మీ కంపోస్టు తయారు చేయడం జరుగుతుందని, పొడి చెత్తను రీ సైక్లింగ్‌కు పంపిస్తామని చెప్పారు. ప్రతి ఇంటిలో సాధ్యమైనంత వరకు వారి పెరటిలోనే తడి చెత్తతో హోమ్ కంపోస్టు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటికే మచిలీపట్నం నగరపాలక సంస్థ, కొన్ని పురపాలక సంఘాలలో ఈ ప్రాసెస్ జరుగుతోందని, ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. అధికారులతో పాటు ప్రజలు శానిటేషన్ వైపు అడుగు ముందుకు వేస్తే పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలు, జిల్లాగా తయారు చేసుకోవచ్చన్నారు. భవిష్యత్ తరానికి కలుషితం లేని వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తడి, పొడిచెత్త సేకరణపై శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: తడి, పొడి చెత్త సేకరణపై గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల కార్మికులకు గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ జి సంపత్ కుమారి మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త ఇంటి వద్దనే వేరుచేసి తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ విజయ సారధి, గుడివాడ ఈవో పీఆర్డి విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు.

## కరాటేలో సాత్విక్ ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం: జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఇండియా ఓపెన్ కరాటే డో ఛాంపియన్ షిప్ పోటీల్లో సూరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో6వ తరగతి చదువుతున్న బి సాత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరచి టీం కటా విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించాడు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన పోటీలలో ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా సాత్విక్‌ను సూరంపల్లి పాఠశాల హెచ్ఎం హరిశరణ్, పిఇటి శాంతికిరణ్ అభినందించారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక సంత రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు పాఠశాల అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డి సునీత, ఎస్ అలేఖ్య నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను డిఇఒ రామారావు, గుడివాడ, పామర్రు ఎంఈఓలు జి.జగన్మోహనరావు ఎంఈఓ-2 గోపాలరావు అభినందించారు.

## సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నాగాయలంక: గంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహ అధికారి చోరగుడి సుధాకర్‌రావు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 10వ తేదీ నుంచి పది రోజుల పాటు సూర్యోదయం వేళలో గర్భాలయంలోని శివలింగాన్ని సూర్య కిరణాలు అభిషేకిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు కొల్లివర భార్గవ తెలిపారు. సూర్యకిరణాల కాంతికి గర్భాలయంలోని శివలింగం స్వర్ణకాంతులతో ప్రకాశవంతంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు కొక్కిలిగడ్డ భాస్కరరావు పద్మావతి దంపతులు, రామచంద్రరావు, నాగరాజు దంపతులు మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్వామివార్లను అమ్మవార్లను పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెలుగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ నెల 28వ తేదీ శుక్రవారం రాత్రి వరకు విరామం లేకుండా మహాశివరాత్రి వేడుకలకు వచ్చే వేలాది యాత్రికులకు నిర్వాహకులు అవిశ్రాంతంగా అన్నదానం చేయనున్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఉయ్యూరు: మార్చి ఒకటి నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉయ్యూరులో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీవైఈవో ఐ.పద్మారాణి తెలిపారు. 2,425 మంది ప్రథమ, 1918 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మండల పరిధిలో ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉయ్యూరులో శ్రీశ్రీనివాస, ఏజీ అండ్ ఎస్‌జిఎస్, నారాయణ, విశ్వశాంతి జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలకు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉయ్యూరు ఉన్నత పాఠశాల, ఫ్లోరా స్కూల్, రవీంద్రభారతి స్కూల్లో కేంద్రాలు ఏర్పాటు చేశామని, 669 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి - మైలవరం :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కీర్తిశేషులు గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్వడం శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 26, 27 తేదీల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గురిజాల ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందన్నారు. కార్డియాలజీ, రుమటాలజీ, నేత్ర వైద్యం, డెంటల్, కేరాఫ్ ప్రాక్టర్, కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జల్లు స్నానాలకు ఏర్పాట్లు

**ప్రజాశక్తి - కంచికచర్ల :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండలంలో శైవ క్షేత్రాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ నెల 26న బుధవారం మహా శివరాత్తి ఉత్సవాలకు ఆయా గ్రామాల్లో ఏర్పాట్లు చేశారు. మండలంలోని చెవిటికల్లు నుండి కృష్ణానదిలో నదీ స్నానం చేసి పూర్వీకులకు పిండ ప్రదానం చేస్తారు. అయితే చెవిటికల్లు వద్ద నీటి పాయలేకపోవటంతో యాత్రికుల కోసం పైలెట్ ప్రాజెక్టుకు వచ్చే నీటిని జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని చెవిటికల్లు, మున్నలూరు, కునికినపాడు, మోగులూరు, గని ఆత్కూరు, కొత్తపేటలలో గల శివాలయాలను అలంకరించారు.

## ఎన్‌టిటిపిఎస్ 4వ యూనిట్ వంద రోజుల వేడుక

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం 4వ యూనిట్ నిరంతరాయంగా విద్యుత్పత్తి చేసి విజయవంతంగా 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ వేడుక నిర్వహించారు. ద్వితీయ దశ జనరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్ఎం) టి.నాగరాజు, ద్వితీయ దశ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.తిరుమల ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ 4వ యూనిట్ 24వ సారి వరుసగా వంద రోజులకు చేరుకున్న సందర్భంగా, ఈ విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. ముఖ్యఅతిథి చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్ఎమ్) టి.నాగరాజు మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన అధికారులు, ఇంజనీర్లు, ఉద్యోగ, కార్మికులందరికీ శుభాభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఈఅండ్‌పి) వెంకటరావు, ఇఇ (జనరల్) గోగినేని శ్రీనివాసరావు, ఇతర ఇఇలు సురేష్ కుమార్, వెంకయ్య, గుప్తా, రమణయ్య, వెంకటేశ్వరరావు, ఉప విభాగాధిపతులు, ఇంజనీర్లు మహిళా ఇంజనీర్లు ఓ అండ్ స్టాఫ్, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్వలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

**ప్రజాశక్తి - విస్సన్నపేట :** కొండపర్వ గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా మెగా ఓపెన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం కొండపర్వ యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గొట్టిపూళ్ళ రమేష్ బాబు, ఎంపిటిసి శ్రీనివాసరావు కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ గ్రామ పెద్దలు గొట్టిపూళ్ళ చంద్రశేఖరరావు, రంగారావు కోటగిరి రాంబాబు చేతుల మీదగా వచ్చిన పోటీదారుల పరిచయ కార్యక్రమం అనంతరం పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడలను ఉదేశించి అతిథులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంచే ఏ క్రీడనైనా పెద్దలు ప్రోత్సహించాలని వారికి క్రీడలు పట్ల అవగాహన కల్పించి క్రీడల ద్వారా ఎన్నో ఉద్యోగాలు పొందాలన్నారు. ఈ టోర్నమెంట్ను మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 30వేలు రెండో బహుమతి 20వేలు, మూడో బహుమతి రూ.10వేలు నాలుగో బహుమతి రూ.5వేలుగా నిర్ణయించినట్లు కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ స్టేట్ రిఫరీ గొర్రె శ్రీకాంత్ కమిటీ సభ్యులు పైడిపాల కన్నయ్య కిషోర్ ఆనందపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీలో పైలాన్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో వజ్రోత్సవ చిహ్నంగా నిర్మించిన పైలాన్‌ను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, సంఘ అధ్యక్షులు, సమితి సిబ్బంది సమక్షంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ఇంత ఉజ్వలంగా కృష్ణా మిల్క్ యూనియన్ నిలవడానికి పరస్పర సహాయ సహకార చట్టం 1995 (మ్యాక్స్)ను రూపొందించి మనకు కానుకగా ఇచ్చిన మహానుభావుడు, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మన సంస్థకి స్వయం ప్రతిపత్తి కల్పించి జిల్లా పాడి రైతుల సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్య కారకులయ్యారన్నారు. ఈ సందర్భంగా సమితి వజ్రోత్సవాలను పురస్కరించుకొని 25 సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న 28 మంది సంఘం అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. ఇటీవల కాలంలో వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమితి ప్రతిష్టను దిగజార్చేలా సంస్థపై అసత్య ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తూ, సమితికి నష్టం కలిగేలా, సమితికి ప్రయోజనాలకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్న సంఘ అధ్యక్షులపై తగు చర్యలు తీసుకోవాలని సర్వ సభ్య సమావేశము తీర్మానించామన్నారు. సమితి వజ్రోత్సవాలను పురస్కరించుకొని సర్వ సభ్య సమావేశంలో ఘీ (గేదె, ఆవు) 1 లీటరు, 1 లీటర్, 200 ఎం.ఎల్, 100 ఎం.ఎల్, పెట్ జార్ బాటిల్స్ ను సర్వ సభ్య సమావేశంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమంగా షాపులు కూల్చివేత

### వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించిన వ్యాపారస్తులు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** తాము వ్యాపారం చేసుకుంటున్న షాపులను అర్ధరాత్రి వేళ తమకు షాపులను అద్దెకు ఇచ్చిన ఓనర్ అక్రమంగా జెసిబి తో కూల్చివేయడంతో జీవనోపాధిని కోల్పోయిన వ్యాపారులు సంబంధిత యజమాని దౌర్జన్యంపై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తారాపేట పీనా మహమ్మద్ స్ట్రీట్ వ్యాపారస్తులు గత 45 సంవత్సరాలుగా అద్దె కుంటూ వ్యాపారాలు చేసుకుంటున్న వాసంతి ఎంటర్ప్రైజెస్, వసంత డీజిల్ స్పేర్స్ షాపులను సోమవారం అర్ధరాత్రి షాపు ఓనర్ జెసిబితో ధ్వంసం చేయడం పట్ల సంబంధిత వ్యాపారస్తులు మానికొండ శ్రీనివాస్, మిరియాల శ్రీహరిష్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మీడియాతో వారు మాట్లాడుతూ కనీసం తమకు నోటీసులు కూడా ఇవ్వకుండా, సుమయం ఇవ్వకుండా షాపులను అన్యాయంగా అక్రమంగా ధ్వంసం చేశారన్నారు. షాపులో ఉన్న లక్షలాది రూపాయల సరుకు ధ్వంసం అయిందన్నారు. కుట్రపూరితంగా తమ వ్యాపారాలను ధ్వంసం చేయాలన్న ఉద్దేశంతో ఓనర్ మద్దుల దామోదరం ఈ అన్యాయానికి పాల్పడ్డారన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. తమకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని, అక్రమానికి పాల్పడ్డ షాపు ఓనర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మత్తు పదార్థాలతో అనర్థాలపై అవగాహన

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. కొండపల్లిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఎఎస్ఐ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం వారి భవిష్యత్తును మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యుల భవిష్యత్తును కూడా ప్రమాదంలోకి నెడుతుందన్నారు. మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు. అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోర్డినేటర్స్ ఎస్.జాకబ్ రాజు, ఎస్‌కె.నజ్మా, కె.ప్రియాంక మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను, యువతను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని ఈ లాంటి సమస్యలతో ఉన్నవిద్యార్థులకు, యువతకు నూజివీడు మండలం పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎంఎల్.సుహాసిని మాట్లాడారు.

మాట్లాడుతున్న ఎఎస్ఐ శ్రీనివాసరావు

## రేపు కెనాల్ రోడ్లో రథోత్సవం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5:30 గంటలకు కెనాల్ రోడ్‌లో రథోత్సవం జరగనుందని శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ అధ్యక్షులు బచ్చు వెంకటలక్ష్మి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన రాజేష్ చెప్పారు. మంగళవారం అన్నసత్రం హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రథోత్సవాన్ని సిపి ఎస్వీ రాజశేఖర్ బాబు ప్రారంభిస్తారని చెప్పారు. రథోత్సవంలో కనకదుర్గ మల్లేశ్వర, భ్రమరాంబ మల్లేశ్వర, భద్రకాళి సమేత వీరభద్ర, గంగా పార్వతీ సమేత వసంత మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవ మూర్తులు యాత్రికులకు దర్శనమిస్తారన్నారు. రథోత్సవంలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని, ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, శాసనసభ్యులు వై.సుజనా చౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్‌రావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి కార్యనిర్వహణాధికారి కె.రామచంద్ర మోహన్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో 155 సంవత్సరాలుగా రథోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కమిటీ సభ్యులు డోగిపర్తి శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

## ఎఐతో అద్భుతాలు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఆర్‌కె ఇంజినీరింగ్ కళాశాలలో ఎఐఎంఎల్, డిఎస్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. డేటా సైన్స్ విభాగాధిపతి షేక్ షాబజ్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో డీప్ లెర్నింగ్ అండ్ బిగ్ డేటా అనాలసి వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా ఎస్‌కె వాసిం అక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరంలో ఆధ్యాత్మిక టెక్నాలజీ అయిన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీతో అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్తు ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ దీనిని అందుకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం అవ్వాలని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్స్ అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఐ.సాయిరాం, కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## చిన్నారుల సామర్థ్యాన్ని బట్టి బోధన ఉండాలి

**ప్రజాశక్తి - గంపలగూడెం :** మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల సామర్థ్యాన్ని బట్టి బోధన ఉండాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహా రావు తెలిపారు. ఆరు రోజులుగా పెనుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి పేరుతో శిక్షణ కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ, సమగ్ర అభివృద్ధి, శారీరక, మేధా, భాష, సామాజిక, భావోద్వేగాలు తదితర అంశాలపై తీసుకున్న శిక్షణ సమర్థ వంతంగా వినియోగించాలన్నారు. ఇన్స్ట్రక్టర్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇద్దరు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఇద్దరు పాల్గొని శిక్షణ ఇచ్చారు.ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్యవతి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో జరుగు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీకి కి కేటాయించిన పోలింగ్ స్టేషన్లు నెం.67, 68లను ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏమేమి అవసరాలున్నాయి అని తహశీల్దార్ జె.సుశీలా దేవి పరిశీలించారు. తనిఖీల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, రెడ్డిగూడెం విఆర్‌ఒ ఎస్‌కె.జానీసాహెబ్ పాల్గొన్నారు.

## త్వరలో ఎలక్ట్రికల్ బస్సులు

**ప్రజాశక్తి - తిరువూరు :** రానున్న రోజుల్లో తిరువూరు డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయని ఎపిఎస్ ఆర్టీసీ విజయవాడ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం తెలిపారు. తిరువూరు ఆర్టీసీ గ్యారేజీని మంగళవారం ఆయన రీజినల్ మేనేజర్ ఎంవై దానంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విజయరత్నం మాట్లాడుతూ తిరువూరు డిపో రానున్న రోజుల్లో ఆధునికంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్నారు. దీనికి ఉద్యోగస్తుల సహకారం కూడా అవసరమన్నారు. డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆశాజ్యోతి పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలతో బెంబేలు

**ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా దొంగతనాలు బీభత్సంగా జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం భీమవరంలోని ఓ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి కొంత నగదు ఆపహరించారు. నాలుగు రోజుల క్రితం ఆ గ్రామానికి చెందిన నెమలి యేసు తన పంట పొలం వద్ద అద్దెకు తెచ్చిన ఆయిల్ ఇంజన్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. చిట్యాల గ్రామంలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో ఓ మహిళ కుంభమేళ దర్శనానికి వెళ్ళగా ఆ ఇంట్లో దొంగలు, కొంత బంగారం, నగదు అపహరించినట్లు ఫిర్యాదు చేశారు.

# పేదలకు భూ హక్కు కల్పించరూ..!

**ప్రజాశక్తి-గన్నవరం:** గత 30 ఏళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమిలో పేదలు ఉంటున్నారు. పంటలు పండించుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. పిల్లలను చదివిస్తున్నారు. అయితే ఆ భూములపై హక్కులు లేకపోవడంతో రుణాలు తెచ్చుకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు. బయట అప్పులు పుట్టడం లేదు. పిల్లల చదువులకు ఆటంకం కలుగుతుంది. సదరు భూములను ప్రభుత్వం 22ఎ నుంచి తొలగించాలని ఉత్తరులు జారీ చేసింది. దానిని అధికారులు అమలు చేయకపోవడంతో పేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడిన తంతుగా మారింది. కేసరపల్లి శివారు వెంకట నరసింహపురంలో పేదల పరిస్థితి ఇది. తమ భూములకు విముక్తి కలిగించండి మహాప్రభో అంటూ సిఎం చంద్రబాబుని వేడుకుంటున్నారు.

గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకట నరసింహపురంలోని రీసర్వే నెంబరు 67లో 1993లో పట్టాలు పొందిన పేదవారు సేద్యపు భూమికి భూ హక్కు, యాజమాన్య హక్కుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. ఆర్ఎస్ నెంబరు 408లో 2.11.1993న 28 మందికి ఒక్కొక్కరికి 25 సెంట్లు చొప్పున సాగు భూమిని అప్పటి ప్రభుత్వం అసైన్ చేసి పట్టాలు ఇచ్చింది. 5.08.1994లో లబ్దిదారులకు భూమిని విడగొట్టి అప్పగించారు. అప్పటినుంచి పేదలు పండించుకుంటున్నారు. అయితే పాస్ పుస్తకాలు 4.08.2007న రెవెన్యూ అధికారులు ఇచ్చారు. భూములు బ్యాంకులో పెట్టుకుని అప్పులు తెచ్చుకునే పరిస్థితి లేకుండా పోయింది. బయట అప్పులూ పుట్టడం లేదు. అయితే ప్రభుత్వం జీవో 596 ద్వారా 20 ఏళ్ల దాటిన అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని పేర్కొంది. దీనిని అమలు చేసి తమకు హక్కు కల్పించాలని పేదలు రెవెన్యూ అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు రికార్డు తయారు చేసి గుడివాడ ఆర్డీఓకు పంపితే, అక్కడినుంచి జిల్లా కలెక్టర్‌కు ఫైల్ వెళ్లాల్సి ఉంది. దానిపై కలెక్టర్ నిర్ణయం తీసుకుని 22ఎ నుంచి భూములను తొలగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలి. పేదలకు భూమిపై హక్కులు వస్తాయి. రెవెన్యూ కార్యాలయంలోనే కథ ఆగిపోయిందని అంటున్నారు. అధికారులు స్పందిస్తేనే రైతులకు న్యాయం జరిగే పరిస్థితి ఉంది.

### పేదల బాధ అర్థం చేసుకోండి : మరియదాసు

1993లో ఆర్ఎస్ నెంబరు 408లో పేదవారైన మాకు అసైన్డ్ భూమిని కేటాయించి స్థల విభజన చేశారు. దానిని అధికారికంగా ధ్రువపరుస్తూ 5.08.1994న తేదీన స్థలం అప్పగించారు. అప్పటి నుండి మేము అందరమూ భూమిని సాగు చేసుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నాం. దాని పై వచ్చే ఆదాయం తో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాం. భూమిలో తాము ఉన్నా హక్కు లేకపోవడంతో బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడం లేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. 22ఎ నుంచి భూములను తీసివేస్తే హక్కులు వస్తాయి. త్వరగా చర్యలు తీసుకోవాలి.

### ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి : రంగారావు

పదే పదే పాసు పుస్తకాల కోసం ఎన్నోసార్లు అధికారులను వేడుకున్నాం. 4.08.2007న డి-ఫారం, పాసు పుస్తకాలను గన్నవరం మండల రెవిన్యూ అధికారులు ఇచ్చారు. 2018 నవంబర్ 16న అప్పటి టిడిపి ప్రభుత్వం అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయమని జీవో నెంబర్ 575 జారీ చేసి ఉంది. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 596 విడుదల చేసింది. ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా 22ఎ నుండి భూములకు విముక్తి కల్పించాలని చెప్పింది. దీని ప్రకారం భూ యాజమాన్య హక్కులను కల్పించాలని కోరుతున్నాం.

## రైతు బజారు పరిశుభ్రం

### ప్రజాశక్తి కథనానికి స్పందన

**ప్రజాశక్తి-గన్నవరం:** రైతు బజార్‌లో లోపించిన పారిశుధ్యం అనే శీర్షికతో ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. రైతు బజార్ లోపల మొత్తం శుభ్రం చేశారు. కుళ్లిపోయిన కూరగాయలను బయట పారవేశారు. చెత్తాచెదారం తొలగించారు. పచ్చదనం కోసం మొక్కలు పెట్టేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కుళ్లిపోయిన కూరగాయలను క్యాంపస్లో వేయవద్దని అధికారులు సంబంధిత వ్యాపారులను ఆదేశించారు.

## అంగన్‌వాడీలకు ముగిసిన శిక్షణ

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** గత ఆరు రోజులుగా నిర్వహించిన శిక్షణా తరగతుల్లో బోధించిన అంశాలను అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేయడం ద్వారా జ్ఞాన జ్యోతి లక్ష్యం నెరవేరుతుంది అని ఎంఇఓ జె సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు నిర్వహించిన శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. సిడిపిఓ పి.వెంకటలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్‌తో పాటు పిల్లలకు, గర్భిణీ, బాలింతలుగా ఉన్న మహిళలకు పోషకాహారం అందించడం ద్వారా అంగన్వాడీ కేంద్రం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు బి పద్మా దేవి, ఎల్ దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విద్యావిధానం అమలుకు అంగన్వాడీలు కృషి చేయాలని ఎంఈవో బి.సుధారాణి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జీవన జ్యోతి శిక్షణకార్యక్రమం బుధవారం ముగిసింది. ఎంఈవో సుధారాణి, ఎంపీడీవో శేషగిరిరావు పాల్గొని వివిధ అంశాలపై తర్ఫీదునిచ్చారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** వాహనదారులు అందరూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని బందరు డిఎస్పి సిహెచ్ రాజా సూచించారు. మంగళవారం పోలీస్ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లు, వాహన చోదకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించి, తక్కువ వేగంతో వాహనాలలో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వ్యక్తులను కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు ఆర్థికంగానూ, సామాజిక గాను వెనుకబడటానికి రోడ్డు ప్రమాదాలు కారణమవుతున్నాయన్నారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని మరియు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉంచుకోవాలని, తెలపడమే కాక పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోలు నడపకూడదన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకొని నడిపితే వారిపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాక జరిమానాలు విధిస్తూ చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ట్రాఫిక్ చిహ్నాలను గుర్తుంచుకొని దానికి తగిన విధంగా వాహనాల నడపాలన్నారు.వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరిస్తూ ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా ఆటోలో నడపాలని తెలియచేస్తూ వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు ఎస్ వెంకటేశ్వరావు, టి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

# ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.ఈ నెల 27వ తేదీన జిల్లాలో నిర్వహించే కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిర్వహణపై మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆయన చాంబర్లో ఎన్నికల ప్రక్రియ విజయవంతానికి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన నిర్వహించే పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. జిల్లాలో 63 వేల 114 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. మచిలీపట్నం నోబుల్ కళాశాల, గుడివాడ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, ఉయ్యూరు మార్కెట్ యార్డుల్లో పోలింగ్ సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.77 పోలింగ్ కేంద్రాలలో 42 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 35 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు వీల్ చైర్లు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ సక్రమంగా సజావుగా జరిగేందుకు పూర్తి సహకారం అందించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, రాజకీయ పార్టీలు ప్రతినిధులు కొడాలి శర్మ (సిపిఎం), పీవీ గజేంద్ర రావు (బిజెపి), ఎస్ బాలాజీ (బిఎస్పి) కె. ఫణి భూషణ్ (ఐఎన్సి), కె. వెంకట్రావు (జనసేన) పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఉయ్యూరు విద్యార్థులకు పతకాలు

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** చోటా ఖాన్ కరాటే డో అసియేషన్ నిర్వహించిన జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీల్లో ఉయ్యూరుకు చెందిన నివాస్ కరాటే అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. చిలకలూరి పేటలో జరిగిన పోటీల్లో బాలికల విభాగంలో జె సాయిశ్రీవల్లి, ప్రథమ,, కె అక్షయ ద్వితీయ, వై శ్రీదేవి తతీయ స్థానాలు సాధించారు. బాలుర విభాగంలో ఎన్ ప్రవీణ్ ప్రథమ, అయ్యన్, జె కార్తీక్, పి పునీశ్ ద్వితీయ స్థానా లు గెలుచుకున్నారు. బాలికల వెపన్స్ కటా విభాగంలో జె సాయి శ్రీవల్లి, ప్రథమ, కె అ క్షయ ద్వితీయ, వై శ్రీదేవి తతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. బాలుర కటా విభా గంలో ప్రవీణ్, అయ్యన్, కార్తీక్ ద్వితీయ స్థానాలు సాధించారు. బాలికల కటా విభాగం లో కె అక్షయ, జె సాయి శ్రీవల్లి, వై జ రమా, శ్రీదేవి ప్రథమ స్థానం గెలుచుకున్నారు. ఏజీఅంర్ఎస్ఎస్ కళాశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలు, వారికి శిక్షణనిచ్చిన కోచ్ డి శ్రీనివాస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ జీజేపీ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి అభినందించారు.

## బస్‌స్టేషన్‌లో గుంతలు పూడ్చివేత

**ప్రజాశక్తి-చల్లపల్లి:** స్థానిక బస్ స్టేషన్‌లో ఆర్టీసీ డిపో మేనేజర్ హనుమంతరావు, సిబ్బంది గుంతలు పూడ్చటంపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా అస్తవ్యస్తంగా తయారై వాహనదారులకు ఇబ్బందిగా తయారైన గుంతలను ఆర్టీసీ సిబ్బంది పూడ్చారు. అయితే ప్రయాణికుల అవసరాలు తీర్చేందుకు మరుగుదొడ్ల మినహా ఎటువంటి సౌకర్యాలు లేవని, కనీస సదుపాయాలు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్ స్టేషన్‌లోని గోతులకు శాశ్వత మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## రైతులకు మేలైన విత్తనాలు అందించాలి

**ప్రజాశక్తి-ఘంటసాల:** కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల క్షేత్రము నందు బ్రీడర్ విత్తనోత్పత్తి చేయుచున్న పొలాలను విత్తనోత్పత్తి పర్యవేక్షణ బందం మంగళవారం పరిశీలించారు. రైతులకు మేలైన విత్తనాలను అందించడంలో కే వి కే ప్రధాన పాత్ర పోషించాలని బందం లోని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. విత్తన నాణ్యతా ప్రమాణాలు పరిశీలించగా మెరుగుగా ఉన్నాయని అన్నారు. తదుపరి చిరు సంచుల దశలో ఉన్నట్టు వంటి టీబీజీ141 మరియు జీబీజీ190 మినుము రకాల పని తీరును చీడ పీడల తట్టుకునే శక్తి మొదలగు అంశాలను గూర్చి క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతుల అభిప్రాయములను సేకరించారు. ఈ కార్యక్రమములో ప్రధాన శాస్త్రవేత్త అపరాలు డా. డి. మోహన్ రెడ్డి, కృష్ణా మండలి విత్తనోత్పత్తి అధికారి డా.ఎన్.హరిసత్యనారాయణ, ప్రజనన విభాగ ప్రధాన శాస్త్రవేత్త డా. జే. సతీష్ బాబు, సమన్వయ కర్త డా. సుధా రాణి, డా. వెంకటలక్ష్మి, డా. నవీన్, డా. రేవతి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు బందం అభ్యుదయ రైతులు గొర్రెపాటి రామకృష్ణ, వేమూరి రత్నగిరిరావు పాల్గొన్నారు.

# యాత్రికులకు అసౌకర్యం కలిగించొద్దు

## విఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశం

**ప్రజాశక్తి-విజయవాడ :** మహాశివరాత్రి పండుగకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం నాడు జరిగే మహాశివరాత్రి పండుగ పురస్కరించుకొని వచ్చే యాత్రి కులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖాధిపతులతో కమిషనర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ రోజున వచ్చే భక్తులకు ఘాట్ల వద్ద జల్లు స్నానాలకు, తాత్కాలిక మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యాలు, బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక రూములు, కల్పించి నిరంతరం పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో నిర్వహించాలని, డ్రోన్ల సహాయంతో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడ లోపాలు ఉన్నా వెనువెంటనే చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలోశాఖధిపతులు ప్రజారోగ్య సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి పోలింగ్ రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్

**ప్రజాశక్తి-విజయవాడ :** ఈ నెల 27న కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ రోజు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రకటించినట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్న దష్ట్యా ప్రైవేటు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, ఇతర సంస్థలు కూడా ఓటరుగా నమోదు చేసుకున్న తమ ఉద్యోగులు, కార్మికులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు విధుల సమయాన్ని తగ్గించడం లేదా షిఫ్ట్‌లను సర్దుబాటు చేయడం వంటి వెసులుబాట్లు కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

**ప్రజాశక్తి - గంపలగూడెం:** జిల్లావ్యాప్తంగా, ఇప్పటివరకు మృతుల, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పిఆర్‌టియు (ఉపాధ్యాయ శాఖ) జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గంపలగూడెం మండల అధ్యక్షుడు నేరెళ్ల రంగనాథ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పలు తీర్మానాలు చేశారు. అందులో భాగంగా, సీనియార్టీ లిస్టును వెంటనే ప్రకటించాలని, ఎండలు పెరిగినందున మార్చి ఒకటో తేదీ నుండి ఒంటిపూట బడుల నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీచేయాలని, తదితర తీర్మానాలు ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జె.సీలన్‌రావు, మూడు మండలాల కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటిలింగ హరిహర క్షేత్రం సందర్శన

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** ముక్త్యాలలో కోటిలింగ హరిహర క్షేత్రాన్ని దేవాదాయ శాఖ ఆర్‌జెసి (రాజమహేంద్రవరం) కె.సుబ్బారావు బుధవారం సందర్శించారు. మహా శివరాత్రి సందర్భంగా కోటి లింగ హరిహర క్షేత్రాన్ని దర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. క్షేత్రం ఇఒ, ఇతర సిబ్బంది క్షేత్రంలో చేసిన ఏర్పాట్లను వివరించారు.

# ప్రత్యేక బృందాలతో 149 హాట్‌స్పాట్లపై నిఘా

## కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

**ప్రజాశక్తి-విజయవాడ :** మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమన్వయ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టి కృషి అవసరమని.. మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించిన 149 హాట్‌స్పాట్‌లపై గట్టి నిఘా పెట్టాలని, ఈ విషయంలో ఈగల్ బృందాలు కీలకంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పాఠశాలలు, కళాశాలల్లో విస్తత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకు విద్యాసంస్థల్లో క్యాంపస్ అంబాసిడర్లను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉజ్వల జీవితాన్ని ఎలా నాశనం చేస్తాయనే విషయాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. ఉత్పత్తి, రవాణా, వినియోగం.. ఈ మూడు దశలపై సమన్వయ శాఖల అధికారులు పటిష్ట నిఘా పెట్టి జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్, లీగల్ బృందాలు తీసుకుంటున్న చర్యలను డీసీపీ కేజీవీ సరిత వివరించారు. 40 యాంటీ నార్కోటిక్స్ స్క్వాడ్స్, డివిజన్ స్థాయిలోని సురక్షా కమిటీల పనితీరు, 1972 టోల్‌ఫ్రీ నంబరు సేవలు తదితరాలతో పాటు నియంత్రణ చర్యల్లో డ్రోన్ టెక్నాలజీ వినియోగం, నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావించారు. సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవద్ధుల సంక్షేమ అధికారి వాడ్రేవు కామరాజు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి సీఎస్‌ఎస్‌ఎన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిర్మాణ వ్యర్థాలను తొలగించాలి

**ప్రజాశక్తి - విజయవాడ :** కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్మాణ వ్యర్థాలను ట్రాక్టర్లద్వారా ఎప్పటికప్పుడు తొలగించాలని నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్‌బాబు కోరారు. స్థానిక మూడు సర్కిల్స్ కార్యాలయాల్లోని టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో టాక్టర్స్ యజమానులతో సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...వీధుల్లో అడ్డుగా ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించాలని ఆదేశించారు. నోడల్ ఆఫీసర్లు తెలిపిన విధంగా నిర్దేశించిన కాల వ్యవధిలో వాటిని తొలగించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో పాటు టాక్టర్ల యజమానులు పాల్గొన్నారు.

## శివరాత్రి స్నానాలకు పటిష్ట ఏర్పాట్లు

### కలెక్టర్ లక్ష్మీశ

**ప్రజాశక్తి - విజయవాడ :** ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు కష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను దర్శించుకోనున్న నేపథ్యంలో ఆలయంతో పాటు ముఖ్య ప్రాంతాల్లో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు ఏర్పాట్లపై మార్గనిర్దేశనం చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దుర్గా ఘాట్, పిండ ప్రదానం ఘాట్, పున్నమి ఘాట్, భవానీ ఘాట్, వీఐపీ ఘాట్ తదితరాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. నిరంతర గస్తీతో పాటు క్యూలైన్లు, బ్యారికేడింగ్ పైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ముఖ్యమైన పున్నమి, భవానీ ఘాట్లు తదితరాల వద్ద జల్లు స్నానాలు, డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరాలు, మందులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఘాట్ల వద్ద వెలుతురు సరైన విధంగా ఉండేలా విద్యుత్ దీపాలు, అన్ని ఘాట్ల వద్ద సుశిక్షితులైన గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గొల్లపూడి, సూరయపాలెం, పవిత్ర సంగమం వద్ద కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# సమస్యలపై పోరాడే లక్ష్మణరావును గెలిపించాలి

## సంపూర్ణ మద్దతునిస్తున్న న్యాయవాదులు
## పలుచోట్ల విస్తృత ప్రచారాలు

**ప్రజాశక్తి-విజయవాడ :** ఈ నెల 27న జరగనున్న కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియ్ (ఐలు) వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ (ఎస్‌ఆర్‌పి) న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్ష్మణరావుకు న్యాయవాదుల తరుపున ఐలు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు.ఐలు జిల్లా కార్యదర్శి సంపర శ్రీనివాసరావు, ఐలు జిల్లా గౌరవాధ్యక్షులు ఆలూరి సుధాకర్, నగర కార్యదర్శి వి.రాజారత్నం, నాయకులు సివి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎ.వెంకట్, కోటి పాల్గొన్నారు. **మైలవరం :** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 2007లో పునరుద్ధరించిన శాసనమండలిలో పిడిఎఫ్ తరఫున ఏడుగురు గెలుపొందామని అనేక సమస్యలపై ఉమ్మడిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు చాట్ల సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్ బాబు, పాలగిరి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. పిడిఎఫ్ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు విద్యుత్ సౌధ, ఎపి సిపిడిసిఎల్ కార్పొరేషన్ కార్యాలయం ఉద్యోగులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎపి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఎల్‌రాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి కృష్ణ, నాగేశ్వరరావు, తూర్పు సిటీ నాయకులు బి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు సర్కిల్-3 కార్యాలయంలో యూనియన్ నాయకులతో కలిసి ఎపి మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఉద్యోగిని కలుస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. **తిరువూరు :** ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక, తదితర ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న కె.ఎస్.లక్ష్మణరావుకు ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. తిరువూరు పట్టణంలోని గురుకుల పాఠశాల, శ్రీవాహిణి ఇంజినీరింగ్ కళాశాలలో, శ్రీనిధి స్కూల్, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, బి.వెంకటేశ్వరరావు, ఎన్.ముత్తయ్య, ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.రవి, కె.పాపారావు, బి.ప్రమీల, బి.మృదుల, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కృష్ణ గుంటూరు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్ లక్ష్మణరావు ఇబ్రహీంపట్నంలో విస్తృతంగా మంగళవారం పర్యటించారు. డాక్టర్ ఎన్ టి టి పి ఎస్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, నిమ్రా కళాశాల తదితర ప్రాంతాల్లో ఆయన ఓటర్లను అభ్యర్థించారు. **విస్సన్నపేట :** ఎమ్మెల్సీగా కెఎస్.లక్ష్మణరావును గెలిపించాల్సిన బాధ్యత మన అందరిదీ అని మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు విస్సన్నపేటలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణ్ రావును గెలిపించాలని విస్సన్నపేటలో స్థానిక ప్రైవేటు విద్యాసంస్థలు శ్రీశ్రీ, వికాస్, సిద్ధార్ధ విద్యాసంస్థలు వివిధ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి ఓటర్‌ను కలిసి ఎంఎల్‌సి అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావు గెలుపు ప్రజా పోరాటాలు గెలుపని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం మహిళా సంఘం మండల కార్యదర్శి కరెడ్ల ధనలక్ష్మి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బాణావత్తు పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ఉమ్మడి కష్ణా -గుంటూరు జిల్లా ల గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని రామచంద్రుని పేట, అనుమంచిపల్లి, పట్టణంలోని విలియంపేటలలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మైలవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

తిరువూరులో బొడ్డు నాగేశ్వరరావు ప్రచారం...

ఓట్లు అభ్యర్థిస్తున్న కాశీనాథ్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.